# మిడ్‌నైట్ ఛాన్సెల్

**''హాల్లో, చాలా అందంగా వుంటారు మీరు.'' ఎదురింటి అమ్మాయిని చూసి చిరునవ్వుతో కామెంట్ విసిరాడు పాపారావు.**

**ఆ అమ్మాయి మానస కోపంగా చూసిందతనివంక.**

''మిస్టర్, కంట్రోల్ యువర్ టంగ్! ఎవాయిడ్ ఓవర్ టాకింగ్!'' అన్నది.

''మీరు ఇంగ్లీషు చాలా ఫ్లూయెంట్‌గా మాట్లాడతారు సుమండీ! చక్కని రూపానికి తగ్గట్టు మంచి శ్రావ్యమైన వాయిస్...'' మళ్లీ పొగిడాడు పాపారావు.

''సిగ్గులేదు. ఇంట్లో రంభలాంటి భార్యని పెట్టుకుని పరాయి ఆడవాళ్లను నీచ దృష్టితో చూసే వాళ్లను ఏం చేసినా పాపం లేదు'' అతని ముఖం మీద గట్టిగా తలుపులు వేసేసింది మానస.

పాపారావు సన్నగా ఈలవేసి నవ్వుకున్నాడు. పక్క ఇంట్లో వున్న ఆడవాళ్లు అతని చూపు తమ మీద పడక ముందే లోపలకు హడావిడిగా వెళ్లిపోయారు.

ఇదంతా జానకి గమనిస్తూనే వుంది. భర్త లోపలికి రాగానే, ''ఎందుకండీ అనవసరంగా ఆ పిల్లచేత అన్ని మాటలు పడ్డారు?! అయినా, దానికెంత పొగరు? మిమ్మల్ని నానా మాటలు అంటుందా?'' అన్నది సానుభూతిగా చూస్తూ.

పుండుమీద కారం చల్లినట్టయింది పాపారావుకు - ఆమె మాటలు విని, పేట్రేగి పోయాడు.

''దాన్ని రేపే పాటికేం చేస్తానో చూడు!'' అన్నాడు పాపారావు ఎదురింటి వైపు కసిగా చూస్తూ.

''ఏమండీ, బయట మీరు ఎలాగైనా తిరగండి, నేనడ్డు చెప్పను. మనం నివసించే కాలనీలోను, మీరు పని చేసే ఆఫీసులోను వుండే ఆడపిల్లల జోలికి మాత్రం వెళ్లకండి. తలెత్తుకు తిరగలేం. పరువు దక్కదు'' వేడుకోలుగా చెప్పింది జానకి.

''ఊ! నాకు నీతులు చెప్పేపాటి దానవయ్యావన్నమాట! మన కత్తికి ఎదురులేదు. దానికి తన, పర అన్న భేదం లేదు. ఇల్లు ఆఫీసు అనే వివక్షత, విచక్షణల్లేవు. కంటికి నదురుగా కనిపించిన ప్రతి ఆడదాన్ని వేటాడటమే దాని పని'' గర్వంగా చెప్పాడు పాపారావు.

''ఇప్పటికే మన గురించి నలుగురూ నాలుగు రకాలుగా అనుకుంటున్నారు. తినేది మన అన్నమే అయినా లోకానికి జడవాలంటారు. పరాయికూడు కూడా పబ్లిగ్గా తినాలనుకుంటే పరాభవం తప్పదు'' అన్నది జానకి.

''ఏమిటే, సీత రావణుడికి హితబోధ చేసినట్టు జాగ్రత్తగా డైలాగులు చెపుతున్నావు. వినేవాడు వెధవైతే నీలాంటి పతివ్రతలు ఎన్నయినా నీతి శతకాలు వల్లిస్తారు. అయినా ఇంతసేపు నీకు నా వేల్యుబుల్ టైం స్పేర్ చెయ్యటం నాది పొరపాటు.'' విస విస చెప్పులు వేసుకుని బయటకు వెళ్లాడు పాపారావు.

ఉస్సురని నిట్టూర్చింది జానకి.

ఆమెకు పాపారావు పట్టుదల ఎలాంటిదో తెలుసు. అతని నడవడి గురించి కూలంకషంగా తెలుసు. తను కావాలనుకున్న ఆడదాన్ని ఎలాగైనా సరే సాధించి తీరతాడు. అందుకోసం ఎంత నీచానికైనా దిగజారతాడు.

అతని అమ్మ, నాన్న పెళ్లయిన రోజే తనకి చెప్పారు అతని దుర్నీతి గురించి.

తమ పెద్దవాళ్లు ఎంత తొందరపడ్డారో అప్పుడు తెలిసి స్థాణువులా వుండిపోయింది జానకి! తమ పేదరికమే కారణం! అందుకు ఎవర్ని నిందించి లాభమేమిటి? అతను చెడతిరగటం చూసి పెళ్లి చేస్తే దారిలోకి వస్తాడని భావించి, అతని అమ్మానాన్న తన గొంతు కోశారు. ఇంతకీ ఎవర్ని ఏమని ఏం లాభం? తన అదృష్టం అంతవరకే పరిమితం.

అత్తగారు కళ్ల నీళ్లు పెట్టుకుని చెప్పింది. ''నీకు అన్యాయం చెయ్యటం మా ఉద్దేశం కాదమ్మా. పెళ్లి చూపుల్లో నిన్ను చూడగానే మహాలక్ష్మిలా కనిపించావు. నీతో మాట్లాడిన కాసేపట్లోనే నువ్వు చాలా బుద్ధిమంతురాలవని, శాంతమూర్తివని నేనర్థం చేసుకున్నాను. మా అబ్బాయికి తగిన భార్యవు నువ్వేనని సంతోషించాను. అందుకే పైసా కట్నం లేకుండా ఇరువైపు పెళ్లి ఖర్చులు మేమే భరించి ఈ పెళ్లి చేశాం, నిన్ను కోడలిగా తెచ్చుకున్నాం. వాడ్ని నువ్వే మంచి దారికి తేవాలి తల్లీ!'' అంటూ తన చేతులు పట్టుకుని వేడుకుంటున్న ఆ వృద్ధ మూర్తిని చూస్తుంటే, తన బాధ మరచిపోయింది.

అతన్ని దారికి తేవడం తనకసాధ్యమని పెళ్లయిన నెల రోజులకే తెలుసుకుంది జానకి. ఇదేమని అడిగితే చెయ్యి చేసుకునేవాడు. అతను తనమీద చేసే దౌర్జన్యం గురించి ఓసారి తన అన్న అతన్నడిగి భంగపడ్డాడు కూడా. పాపారావు తన నడవడిక మార్చుకోలేదు. అమ్మాయిల్ని బహిరంగంగానే వేటాడేవాడు. ఎవరికీ భయపడేవాడు కాదు. సిగ్గు,



# కామాంధుడు


సంకోచం అసలేలేవు. అంతటి కామాంధుడు మరొకడు ఉండడేమో!

❀❀❀

"హలో, డియర్... ఈ మేటర్ కాస్త టైప్ చేసి ఇవ్వు." ఫైల్ టైపిస్ట్ రంజని ముందు పడేశాడు పాపారావు.

రంజని చురుగ్గా చూసింది అతనివంక.

"నేను మీ దగ్గర పని చెయ్యటం లేదు, నామీద అధికారం చెలాయించడానికి! కాస్త మర్యాదగా




మాట్లాడితే బావుంటుంది'' అన్నది.

పాపారావు ఆమె మీది మీదికి కొచ్చాడు.

''జాగ్రత్త! నా గురించి సరిగ్గా తెలీదు నీకు! రేప్ చేయటం నాకు కొట్టిన పిండి. నాతో పెట్టుకోకు.'' హెచ్చరించాడు పాపారావు.

రంజని అప్పటికి మౌనం వహించింది.

పాపారావు తన సీట్లోకి వచ్చి కూచున్నాడు. అతనిలో ప్రతీకార వాంఛ తలెత్తింది. దాని అంతు చూడాలి! అనుకున్నాడు.

సాయంత్రం ఆమె ఆఫీసు నుంచి వెళ్లే సమయం చూసి ముందుగానే గేటు బయట కాపు వేశాడు. ఆమె బయటికొచ్చాక ఆమెని ఫాలో అయ్యాడు. ఆమె సిటీ బస్‌లోనే ఆఫీస్‌కొచ్చి వెళ్తుంది.

సిటీబస్ స్టాప్‌కి వెళ్లే లోపల ఆమెను అటకాయించాడు పాపారావు. రంజని మొదట తొట్రుపడింది. అంతలోనే ధైర్యం తెచ్చుకుని ''దారికి అడ్డం లే!'' అన్నది.

చటుక్కున ఆమెను సందిట బంధించి ఆమె పెదాలను కొరికాడు పాపారావు. ఆమె గింజుకుంది. బాధతో అరిచింది. అప్పటికింకా చీకటి పడలేదు. నలుగురు పోగయ్యేలా కనిపించగానే ఆమెనొదిలేసి ''నీ సంగతి తర్వాత చెప్తాను'' అని వెళ్లిపోయాడు పాపారావు.

ఆ మర్నాడు పాపారావును సస్పెండ్ చేస్తూ ఆర్డర్స్ ఇచ్చాడు ఆఫీసర్.

''నేను చేసిన నేరమేమిటి?'' నిలదీశాడు పాపారావు ఆఫీసర్ని.

''రంజని మీద అత్యాచారం చేయబోయావు'' చెప్పాడు ఆఫీసరు.

''మీరు చూశారా?'' అడిగాడు పాపారావు.

''రంజని ఫిర్యాదు చేసింది!'' చెప్పాడాయన.

''సాక్షులెవరైనా వున్నారా?''

''ఇది కావాలని మీరు, రంజని నాపై పన్నిన కుట్ర! మీకూ రంజనికీ ఏదో అక్రమ సంబంధం ఉంది. అందుకే నన్ను అడ్డు తొలగించటానికి పన్నాగం పన్నారు. ఈ విషయం నేను అంత తేలిగ్గా వదిలి పెట్టను. మీ ఇద్దర్నీ రచ్చకీడుస్తాను. మీ మీద ట్రిబ్యునల్లో కేసు వేస్తాను''

ఆఫీసరు మాట్లాడలేదు.

''ఇది కావాలని మీరు, రంజని నాపై పన్నిన కుట్ర! మీకూ రంజనికీ ఏదో అక్రమ సంబంధం ఉంది. అందుకే నన్ను అడ్డు తొలగించటానికి పన్నాగం పన్నారు. ఈ విషయం నేను అంత తేలిగ్గా వదిలిపెట్టను. మీ ఇద్దర్నీ రచ్చకీడుస్తాను. మీమీద ట్రిబ్యునల్లో కేసు వేస్తాను'' అన్నాడు పాపారావు.

ఆఫీసరుకి దడ పుట్టింది. అప్పటికప్పుడు పాపారావు కిచ్చిన సస్పెన్స్ ఆర్డర్స్‌ను కాన్సిల్ చేశాడు.

పాపారావు రంజని వంక క్రూరంగా చూశాడు. ఆ రాత్రి రంజని రేప్‌కు గురయ్యింది. ఆమె నిద్రపోతున్న సమయంలో ఇంట్లో దూరి ఎవరో ఆమె నోట్లో గుడ్డలు కుక్కి నిర్దాక్షిణ్యంగా ఆమెను చెరిచారు.

అయితే ఆమె ఆ వ్యక్తిని గుర్తుపట్టింది.

అతను పాపారావు.

కాని ఆమె చెప్పే సాక్ష్యం ఎవరూ నమ్మరు. నమ్మాలంటే పోలీసు కేసు పెట్టి, డాక్టరు పరీక్ష చేయించుకొని అతన్ని దోషిగా నేరస్తుడిగా రుజువు చేయగలగాలి.

కాని రంజనికింకా పెళ్లి కాలేదు. నిజాల్ని బయట పెడితే పాపారావుకి శిక్ష పడటం ఖాయం! కాని ఆ క్షణంలోనే తన శీలం మీద మాయని మచ్చ పడుతుంది. తనమీద కులట అనే ముద్ర పడిపోతుంది. జీవితాంతం తను ఆ నింద భరిస్తూ ఒంటరిగా బతకాలి- ఎందుకంటే తననెవ్వరూ పెళ్లి చేసుకోరు కాబట్టి!

రంజని ధైర్యం చెయ్యలేకపోయింది.

పాపారావుని చట్టానికప్పగించలేకపోయింది.

పాపారావు మర్నాడు రంజని వంక హేళనగా చూసి కోరగా నవ్వాడు. ఆ క్షణమే చచ్చిపోవాలన్నంత జుగుప్స తనమీద తనకే రోత పుట్టాయి రంజనికి. అయితే బతుకు మీది తీపి, పరువుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందనే భయం ఆమె నోరు నొక్కేశాయి.

❀❀❀

**పా**పారావుకి తన ఇంటి ఎదురుగా వున్న మానస మీద కోరిక రోజురోజుకీ పెరిగిపోతోంది. ఎలాగైనా ఆ పిల్లని ముగ్గులోకి దించాలని, తనకి లొంగకపోతే బలవంతంగానైనా ఆమె ననుభవించాలనే పైశాచిక కోరిక అతన్ని ఉన్నచోట ఉండనివ్వటం లేదు.

ఆఫీసులో భర్త చేసిన నిర్వాకం గురించి జానకి దాకా వచ్చింది. కాని ఆమె అతన్నా విషయమడుగలేదు. అడిగినా సరైన సమాధానం రాకపోగా చెయ్యి చేసుకుంటాడు. అందుకే మౌనం వహించింది.

సరిగ్గా అక్కడే మాటు వేశాడు పాపారావు.

మానస సరిగ్గా అక్కడి కొచ్చేసరికి సైకిల్‌కి అడ్డువెళ్లి ఆపేశాడు.

అతన్ని చూడగానే మానస పై ప్రాణాలు పైనే పోయాయి. ఆరోజు అతని చేతిలో తన శీలం మంట కలసిపోతుందని అర్థమైపోయిందామెకు.

''ఏంటి, ఎందుకు నన్నాపావు?'' అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించింది గాని, అతను మీది మీదికొస్తుంటే ఆమె ధైర్యం దిగజారిపోయి

భయంతో కర్రలా బిగుసుకు పోయింది.

పాపారావు ఆమెని సమీపిస్తూనే చటుక్కున ఆమెను తన ఉక్కు హస్తాల్లో బందీని చేసి గుండెల మీదకు లాక్కున్నాడు.

'అబ్బా!' అంటూ బాధతో మూలిగింది మానస.

ఆమెను కౌగిట బంధించి పెదాలనందుకున్నాడు. ఆమె పెదవి చిట్లింది. బాధతో ఆమె గింగిరాలు తిరగింది. పాపారావు ఆమె ఓణీని లాగేశాడు. పరికిణీ చించెయ్యటానికి ఆమె బొడ్డు మీద చెయ్యి వేశాడు.

ఆ రోజుతో తన శీలం చెట్టెక్కేస్తుందని అర్థమైపోయిందామెకు. అతన్నుంచి తప్పించుకోలేనని కూడా అవగతమయ్యాక ఆమె మనసులో ఓ ఆలోచన మెరిసింది.

వెంటనే నవ్వుతూ అతని వంక చూసి, ''ఈ రాత్రికి మా పెరటి తలుపు తీసి వుంచుతాను. సరాసరి లోనికి వచ్చెయ్యండి. మీకోసం ఎదురు చూస్తుంటాను. ఇక్కడైతే ఎవరో ఒకరు అటూ ఇటు తిరుగుతారు. నా మాటవిని అలా చెయ్యండి.'' అతన్నుంచి విడిపించుకోవటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ అన్నది మానస.

ఏ కళనున్నాడో పాపారావు అంగీకరించాడు.

అక్కడ పబ్లిక్ ప్లేస్. తన శృంగార కలాపాలు నలుగురికి కంటపడే ప్రమాదముంది.


''అలాగే, ఇప్పుడు నా నుంచి తప్పించుకోవాలని చీప్ ట్రిక్స్ ప్లే చేశావంటే ఫలితం చాలా ఘోరంగా వుంటుంది. మీవాళ్లందరు, వీధిలోని వాళ్లు చూస్తుండగా నిన్ను.... జాగ్రత్త!'' హెచ్చరించాడు పాపారావు.

''నోనో, తప్పకుండా నీ కోరిక తీరుస్తాను. దొడ్డి తలుపు తీసి వుంచుతాను... రాత్రి పదకొండు దాటాక అయితే అందరూ నిద్రపోతారు. అదే మంచి సమయం'' చెప్పింది మానస.

❋❋❋

**భ**ర్త పక్కమీద అసహనంగా కదులుతూ మాటిమాటికి వాల్‌క్లాక్ వంక చూడటం గమనించింది జానకి. బహుశా అతను ఏదో ప్రోగ్రాం పెట్టుకుని వుంటాడని, అతని గురించి బాగా తెలిసిన జానకి గ్రహించింది. అయినా తనేమీ గమనించనట్టే మౌనంగా వుండిపోయింది. అడిగినా సమాధానం సక్రమంగా రాదని తెలుసు.

పదకొండు గంటలు కాగానే పాపారావు పక్క మీది నుంచి లేచాడు. పక్కనున్న భార్యవైపు చూశాడు. ఆమె నిద్రపోతోంది. నిజానికి జానకి నిద్ర నటిస్తోంది.




పాపారావు తలుపులు తెరుచుకుని వీధిలోకి వచ్చాడు. ఎదురింటి వైపు చూశాడు. లైట్లు వెలగటం లేదు. అంటే అందరూ నిద్రపోతున్నారన్న మాట! అందుకే మానస పదకొండు గంటల తర్వాత రమ్మని చెప్పింది.

**''ఈ రాత్రికి మా పెరటి తలుపు తీసి వుంచుతాను. సరాసరి లోనికి వచ్చెయ్యండి. మీకోసం ఎదురు చూస్తుంటాను. ఇక్కడైతే ఎవరో ఒకరు అటూ ఇటు తిరుగుతారు. నా మాటవిని అలా చెయ్యండి''**

పెరటి తలుపు ఓర వాకిలిగా తెరిచినట్టు స్పష్టంగా కనిపించింది పాపారావుకి. మానస మీది కోరిక క్షణ క్షణానికి పెరిగిపోతూ మనశ్శాంతి లేకుండా చేస్తోంది.

పిల్లిలా అడుగులో అడుగు వేసుకుంటూ ఎదురింటి పెరటి గుమ్మం దగ్గరకు వెళ్లాడు. అంతా నిశ్శబ్దంగా వుంది. ఒకేసారి లోపలకు చొరబడి పోయాడు.

అంతే! ఒకేసారి టపటప మంటూ కర్ర దెబ్బలు అతని నెత్తి మీద పడ్డాయి.

తల దిమ్మెక్కి పోయింది పాపారావుకి. ఆ తర్వాత దెబ్బ మీద దెబ్బ! ఒళ్లంతా వాచిపోయేలా, రక్తం చిందేలా దెబ్బలు. పాపారావు భరించలేక బాధతో కేకలు పెట్టాడు.

మానస తండ్రి, అన్నలు పాపారావుని పొర్లించి మరీ కొడుతున్నారు. పాపారావు కుంటుతూ నట్టుతూ వీధిలోకి పరుగెత్తుకొచ్చాడు. వాళ్లు అతన్ని వదల్లేదు. అలా దెబ్బల వర్షం కురిపిస్తూనే వున్నారు.

చుట్టుపక్కల ఇళ్లవాళ్లు గుంపుగా చేరిపోయారు. కాని ఎవరూ పాపారావుని విడిపించిన వాళ్లు లేరు. పీడవిరగడై పోయిందన్నట్టు వినోదం చూస్తూ వుండిపోయారు.

నిద్ర పోకుండా పక్కమీద దొర్లుతున్న జానకి చెవుల పడ్డాయి భర్త హాహా కారాలు.

అంతే! ఒక్క ఉదుటన బయటికొచ్చింది. జరుగుతున్న దేమిటో కొద్ది క్షణాలు అర్థం కాలేదు. ఆ వెంటనే ఎక్కుపెట్టి వదిలిన బాణంలా రివ్వున వారి మధ్యకు వెళ్లి భర్త శరీరం మీద రక్షణ కవచంలా పడిపోయి చేతులెత్తి మానస అన్నలకు, తండ్రికి దండం పెట్టింది. వాళ్లు శాంతించారు.

హాస్పిటల్లో చేర్చాక డాక్టరు చెప్పాడు ''అతని వెన్నెముక బాగా దెబ్బ తిన్నదమ్మా! సంసార జీవితానికి పనికిరాడు!'' అని.

జానకి అందుకు చింతించలేదు సరికదా సంతోషించింది- ఎందరో ఆడపిల్లల జీవితాలు ఇక మీదట భర్త వల్ల నాశనం కాబోదని!